# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 29 | మార్చి | 2024 | పేజీలు : 4




## ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి




5లో

## అపరిశుభ్ర నీటితో తయారైన ఐస్ తోనే జ్యూస్ తయారీ....?

### పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రెడీమేడ్ జ్యూస్ పాయింట్లు

### నాణ్యతా ప్రమాణాలు హుష్ కాకి

### కొరవడిన ఫుడ్ సేప్టీ అధికారుల పర్యవేక్షణ....?

# పొంచి ఉన్న... చల్లని ప్రమాదం



2 లో

■ ఇల్లందు, ప్రజాజ్యోతి

వేసవికాలం వచ్చిందంటే చాలు చల్లని జ్యూస్ పాయింట్ల వద్ద ప్రజలు బారులు తిరుతారు. భానుడి ప్రతాపం నుంచి ఉపశమనం పొందేందుకు చల్లగా ఉండే ఇష్టమైన జ్యూస్ ను తాగుతూ తాత్కాలికంగా సేద తిరుతుంటారు. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటూ ఫ్రూట్ జ్యూస్ తయారీని ఇస్తానుసారంగా చేస్తూ నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు. వేసవి వచ్చిందంటే చాలు పట్టణంతో పాటు గ్రామాల్లో జ్యూస్ పాయింట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తూ ప్రజల ఆరోగ్యాన్ని జ్యూస్ రూపంలో క్షినింపచేస్తూ ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారనేది వాస్తవం. సహజంగా లభించే పండ్ల పేర్లతో ప్రచారం చేస్తూ వారి ప్లేవర్లతో తయారయ్యే ఫ్రూట్ జ్యూస్ లను తయారుచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యవహారంపై "ప్రజాజ్యోతి" ప్రత్యేక కథనం...

## లోన్ల పేరుతో అమాయకులను మోసం చేస్తున్న కేటుగాళ్లు

### ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి... ఎస్పీ రోహిత్ రాజ్..



ఇతర దేశాలు మరియు రాష్ట్రాల నుండి సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయకుల నగదును కాజేస్తూ సైబర్ నేరగాళ్లు విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ విధంగా సైబర్ నేరాలకు నేరగాళ్లు ముందుగా కొంతమంది అమాయకుల పేర్ల మీద బ్యాంకు ఖాతాలను తెరిచి, సైబర్ నేరాల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును ఆ ఖాతాలలో జమ అయ్యేలా చేస్తున్నారు. కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

2లో ▶

## నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యుడు అరెస్ట్

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 28, ప్రజాజ్యోతి:*




151 బి ఎన్ సిఆర్పిఎఫ్, 204 బిఎన్ కోబ్రా పోలీసులు దుమ్ముగూడెం మండలం ములకలపల్లి అటవీ ప్రాంతంలో నిర్వహిం చిన సంయుక్త కుంబింగ్ ఆపరేషన్ లో నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యుడు కిష్టారం ఎల్ ఓ ఎస్ డిప్యూటీ కమాండర్, ఒక మావోయిస్టు కొరియర్ ను గురువారం ఆరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వివరాలు వెల్లడించారు. అరెస్ట్ చేసిన రెండో వ్యక్తి డాడీ పెద్దబ్బాయి గత మూడు సంవత్సరాలుగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఫస్ట్ బెటాలియన్ మావోయిస్టులకు కొరియర్ గా పనిచేస్తున్నాడని తెలిపారు. ఇద్దరు నిందితుల వద్ద ఒక బ్యాగు, పది జిల్లెటివ్ స్టిక్స్, రెండు ఎలక్ట్రిక్ డీటోనేటర్లు, మావోయిస్టు కరపత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ అయిన నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించనున్నట్లు తెలిపారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని, సహకరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అమాయక ఆదివాసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకునే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాలి : కలెక్టర్

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 28, ప్రజాజ్యోతి:*



లోక్ సభ 2024 ఎన్నికల విధుల కొరకు ఎంపిక చేసిన సిబ్బంది కి తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ గురువారం ఆదేశించారు. భద్రాచలం నియోజకవర్గ సిబ్బంది, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు, పినపాక నియోజకవర్గ సిబ్బంది - పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల నందు , అశ్వారావు పేట నియోజకవర్గ సిబ్బంది- , కేటీపీఎస్ కాలనీ డి ఏవి పాఠశాల నందు , పాల్వంచ కొత్తగూడెం నియోజకవర్గ సిబ్బంది-కొత్తగూడెం సింగరేణి మహిళా కళాశాల నందు , ఇల్లెందు నియోజకవర్గ సిబ్బంది - కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి శ్రీరామచంద్ర ఆర్ట్స్ & సైన్స్ కాలేజ్ నందు శిక్షణ కేంద్రం లోనే పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫామ్ 12 లో విధిగా అప్లై చేసుకొనవలెను. ఆర్డర్ కాపీ, ఈపిఐసి కార్డ్ జిరాక్స్ లతో హాజరు కాగలరకావాలని తెలిసినప్పుడు మోది స్వీకరించిన ఫోన్ మెసేజ్ లో ఏ విధమైన కరెక్షన్స్ వున్నా శిక్షణా కేంద్రం లో సంబందిత అధికారులకు తెలియచేసి సరిచేసుకునే వీలు వున్నది కావున గమనించగలరు. విధులకు కేటాయించబడిన సిబ్బంది తప్పనిసరిగా ఆయా శిక్షణ కేంద్రాలకు ఉదయం 8.45 నిమిషాలకు హాజరు కాగలరు. శిక్షణ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. సిబ్బంది నిర్ణీత సమయం లో హాజరు కాగలందులకు ఆదేశించనైనది. లేని ఎడల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# పొంచి ఉన్న... చల్లని ప్రమాదం

**వేసవికాలం వచ్చిందంటే చాలు చల్లని జ్యూస్ పాయింట్ల వద్ద ప్రజలు బారులు తిరుతారు. భానుడి ప్రతాపం నుంచి ఉపశమనం పొందేందుకు చల్లగా ఉండే ఇష్టమైన జ్యూస్ ను తాగుతూ తాత్కాలికంగా సేద తిరుతుంటారు. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటూ ఫ్రూట్ జ్యూస్ తయారీని ఇష్టానుసారంగా చేస్తూ నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు. వేసవి వచ్చిందంటే చాలు పట్టణంతో పాటు గ్రామాల్లో జ్యూస్ పాయింట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తూ ప్రజల ఆరోగ్యాన్ని జ్యూస్ రూపంలో క్షీణింపచేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనేది వాస్తవం. సహజంగా లభించే పండ్ల పేర్లతో ప్రచారం చేస్తూ వారి ఫ్లేవర్లతో తయారయ్యే ఫ్రూట్ జ్యూస్ లను తయారుచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యవహారంపై "ప్రజాజ్యోతి" ప్రత్యేక కథనం...**

**ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి:** ముందుగా ఫ్రూట్ జ్యూస్ లు చల్లగా ఉండేందుకు వినియోగించే ఐస్ అపరిశుభ్ర నీటితో తయారు చేస్తున్నారు. సాధారణంగా తాగు నీటిని తాగే సమయంలో రూ. 2 వెచ్చించి మనం మినరల్ వాటర్ నే తాగుతున్నాము. కానీ అపరిశుభ్ర నీటి తో తయారైన ఐస్ ను ఉపయోగించి తయారుచేసిన జ్యూస్ ను తాగేస్తుం డడంతో అనేక రోగాలు రావచ్చు. ఇక ఫ్రూట్ జ్యూస్ లు తియ్యగా, రుచిగా ఉండేందుకు వినియోగించే చాక్రీన్, ఎసెన్స్ వంటివి కాలం చెల్లినవి కావ డం, నాణ్యత లేకపోవడం విశేషం. అంతేకాదు ఫ్రూట్ సలాడ్ పేరుతో విక్రయిస్తున్న జ్యూస్ లలో వినియో గించే పండ్లు కాలం చెల్లినవే. జ్యూస్ మరింత టేస్ట్ గా ఉండేందుకు ఫ్రూట్ జ్యూస్ లకు సంబంధించిన ఫ్లేవర్స్ రూపంలోని ప్రమాదకర రసాయ నాలను వినియోగిస్తున్నారనే ఆరోప ణలు ఉన్నాయి. ఇటీవల కొన్ని ప్రముఖ శీతల పానీయాల తయారీ ల్లోనూ నాణ్యతా ప్రమాణాలను పాటించడం లేదనే విషయాన్ని ప్రచార మాధ్యమాల ద్వారా తెలుసు కున్న మనం సహజంగా తయారు చేస్తున్నారనుకుంటున్న జ్యూస్ లు చల్లగా ప్రజల ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఇకపోతే ఈ తంతు మొత్తాన్ని





అరికట్టాల్సిన సంబంధిత ఆహార భద్రతా అధికారులు వీటిపై కన్నేసిన పాపాన పోలేదనేది సత్యం. దీంతో ఫ్రూట్ జ్యూస్ తయారీల పేరుతో ప్రజల ప్రాణాలను హరించే విధంగా తయారిదారుల వ్యవహారం 3 జ్యూస్ లు... 6 ఫ్రూట్ సలాడ్ లుగా కొనసాగుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు. చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ళ వరకూ ఇష్టంగా తినే పుల్ల ఐస్ క్రీమ్ ల నుండి కప్పు ఐస్ క్రీమ్ ల తయారు సైతం అపరిశుభ్ర నీటితోనే తయారు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఐస్ క్రీమ్ ల తయారీలో వినియోగించే రసాయనాలు, ఎసెన్స్, చాక్రిన్ వంటి పదార్థాలలో నాణ్యతను పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఐస్ క్రీమ్ తయారీ కేంద్రాల్లో వినియోగించే నీటిని, పదార్థాలను ఆహార భద్రత అధికా రులు తనిఖీలు చేయడం లేదనేది తేటతెల్లమవుతుంది. ఇప్పటికైనా ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఐస్ క్రీమ్, ఫ్రూట్ జ్యూస్ తయారీ లపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది లేనిపక్షంలో ఇన్ ఫెక్షన్‌తో ప్రజా ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఇంత జరుగుతున్నా కానీ సంబందిత ఫుడ్ సేఫ్టీ అధికారులు జ్యూస్ స్టాల్స్ తో పాటు ఇష్టనుసారంగా నాణ్యత ప్రమాణాలు పాటించని రెస్టారెంట్ లపై తనిఖీలు చేయకపోవడం వెనుక మామూళ్లు అందుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తును వదిలి ప్రజల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించి ఎలా ప్రజలను రోగాల పాలు చేసే జ్యూస్ స్టాల్స్, రెస్టారెంట్ లపై తనిఖీలు నిర్వహించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సమిష్టిగా మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసుకుందాం...

**ములకలపల్లి, మార్చి 28, ప్రజాజ్యోతి:** మన ఊరు మన అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా అందరూ 50 అడుగులు రోడ్డు నిర్మాణ కై ముందుకు వచ్చి మండల కేంద్రం అభివృద్ధి కమిటీ కి సహకరించాలని అఖిల పక్ష నాయకులు కోరారు. గురువారం రోడ్డుకు ఇరువైపులా ఇండ్లు ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్, టిడిపి, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బిజెపి పార్టీల తోకూడిన మండల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ చేస్తూ క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా 115 ఇండ్లు ఉండగా వారిలో 107 మంది 50 అడుగుల కంటే దూరంలో నిర్మాణాలు ఉంన్నాయని మిగిలిన 8 మందిలో నలుగురు అభివృద్ధి కమిటీకి సహకరి స్తామని తెలిపడం సంతోషమన్నారు. 99 శాతం మంది 50 అడుగుల రోడ్డు, సైడ్ డ్రైన్, కరెంట్ లైన్ మార్పు కు అఖిల పక్ష అభివృద్ధి కమిటీకి మద్దతు తెలిపినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. మెజారిటీ ప్రజల అభిప్రాయాల ను పరిగణలోకి తీసుకొని రోడ్డు విస్తరిరణ యాభై



అడుగులు చేపట్టాలని లేని పక్షంలో న్యాయ పోరాటం చేయాల్సి వస్తుందని హిచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయ కులు నుపా భాస్కర్, ముదిగొండ రాంబాబు, కల్లూరి కిషోర్, వుకంటి రవికుమార్, ఎండి యూసఫ్, నిమ్మల మధు, అనుమోలు సాయి పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీసాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు

### అభిషేకాలు, అన్నదానాలలో భారీగా పాల్గొన్న భక్తులు



**అశ్వారావుపేట, మార్చి 28, ప్రజాజ్యోతి:** మండలంలోని షిర్డీసాయిబాబా మందిరాలలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వినాయకపురం గ్రామంలో ఉన్న షిర్డీసాయిబాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావు పేటలోని జంగారెడ్డిగూడెం రోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయిబాబా మంది రంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శు భం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకు బాబా మేలు కొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల 15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబా కు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకిసేవచేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను(శేజ్ హారతి) కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## లోన్ల పేరుతో అమాయకులను మోసం చేస్తున్న కేటుగాళ్లు

**కొత్తగూడెం క్రైమ్, మార్చి 28, ప్రజాజ్యోతి:** ఇతర దేశాలు మరియు రాష్ట్రాల నుండి సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయకుల నగదును కాజేస్తూ సైబర్ నేరగాళ్లు విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారని గురు వారం జిల్లా ఎస్పీ రోహిత్ ఒక ప్రకట నలో వెల్లడించారు. ఈ విధంగా సైబర్ నేరాలకు నేరగాళ్లు ముందుగా కొంతమంది అమాయకుల పేర్ల మీద బ్యాంకు ఖాతాలను తెరిచి, సైబర్ నేరాల ద్వారా అక్రమంగా సంపాదిం చిన డబ్బును ఆ ఖాతాలలో జమ అయ్యేలా చేస్తున్నారు. దర్జాగా ఒక ప్రాంతంలో కూర్చొని స్మార్ట్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా అమాయకులకు మెసేజ్ లు, ఫోన్లు చేస్తూ అత్యాశకు గురిచేస్తూ వారి బ్యాంకు ఖాతాలో ఉన్న నగదును సులభంగా కాజేస్తున్నారు. కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండా లని సూచించారు. సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయకుల పేర్లతో బ్యాంకు ఖాతాలను తెరిచి,వారికి తెలియకుండానే వారి అకౌంట్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా గుట్టును ఇటీవల ఇల్లందు పోలీసులు రట్టు చేశారు.

### వివరాల్లోకి వెళితే

సుధాకర్ అను వ్యక్తి అశోక్ గుప్తా అను మరో వ్యక్తితో కలిసి దుబాయ్ నుండి ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామానికి చెందిన తన బావమరిది కస్యా చినబాబుఏహర్షకు ఫోన్ చేసి ట్రేడింగ్ చేయడానికి ఒక కరెంట్ బ్యాంకు ఖాతా కావాలని చెప్పినాడు. అట్టి ఖాతాను తెరిచి ఇచ్చినందుకు 50 వేల రూపాయలు ఇస్తానని చెబుతాడు. గాంధీ చౌక్ బ్రాంచ్, ఖమ్మం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నందు లోన్ కన్సల్టెంట్ గా పనిచేస్తున్న కస్యా చినబాబుఏహర్ష ఆశపడి ముందుగా తన భార్య ప్రియాంక పేరు మీద బ్యాంకు ఖాతాను తెరిచి వివరాలను ఇస్తాడు. అనంతరం మరికొంత కాలానికి అశోక్ గుప్తా మరలా హర్షకి ఫోన్ చేసి మరో ఐదు బ్యాంకు ఖాతాలు కావాలని చెప్పడంతో ఇల్లందు వాస్తవ్యురాలైన తన భార్య ప్రియాంకకు చెబుతాడు. అప్పుడు ప్రియాంక ఇల్లందులో తన స్నేహితుడైన చైతన్య అనే వ్యక్తికి చెప్పి, అతనికి డబ్బు ఆశ చూపడంతో అతను తనకు తెలిసిన డ్వాక్రా మహిళలు ఐదుగురికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు లోన్ ఇప్పిస్తామని చెప్పి ఖమ్మం గాంధీచౌక్ లో బ్యాంకు ఖాతాలను తెరిపించి హర్ష ద్వారా సుధాకర్ మరియు అశోక్ గుప్తా లకు ఖాతాల వివరాలను పంపించాడు. అందుకుగాను హర్ష చైతన్యకు ఒక లక్ష రూపాయలు నగదును ఇచ్చాడు. బ్యాంకు ఖాతాలను తెరిచిన ఐదుగురు మహిళలకు ఒక్కొక్కరికి 15వేల రూపాయల చొప్పున చైతన్య 75 వేల రూపాయలను వారికి ఇచ్చి మిగతా 25 వేల రూపాయలను అతను తీసుకుంటాడు. ఈ ఐదు బ్యాంకు ఖాతాలకు సంభందించి ఆన్లైన్ బ్యాంకింగ్, ఏటిఎం కార్డుల వివరాల ను కూడా దుబాయ్ లో ఉన్న అశోక్ గుప్తాకు పంపించారు. అసలు అమా యకుల బ్యాంకు ఖాతాలతో ఏమి చేస్తున్నారో అని పోలీసులు ఆరా తీయగా దుబాయి కేంద్రంగా అశోక్ గుప్తా మరియు సుధాకర్ లు ఇండియాలోని పలు వ్యాపారస్తులకు ఒక వాట్సాప్ గ్రూప్ ద్వారా క్రిప్టో కరెన్సీ, బిట్ కాయిన్ లలో పెట్టుబడి పెడితే వారి నగదుకు చాలా రెట్లు కలిపి ఇస్తామని మాయమాటలు చెప్పి, వారు జమ చేసే నగదును ముందుగానే ఓపెన్ చేసిన అమాయకుల ఖాతాల్లో జమ చేయించేవారు. అనంతరం ఇట్టి ఖాతాల్లోని నగదును దుబాయ్ కి బదిలీ చేయించుకుని అక్కడ విలాసవంతమైన జీవితాలను గడుపు తున్నారు. గతంలో ఇదే తరహాలో ఆన్లైన్ మోసాలకు పాల్పడిన అశోక్ గుప్తా మరియు సుధాకర్ లపై హైదరాబాద్ ఎల్బి నగర్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయినట్లు గుర్తించడం జరిగింది. ప్రస్తుతం ఇట్టి కేసుతో సంభందం ఉన్న నిందితులను ఇల్లందు పోలీసులు గురువారం రిమాండ్ చేయడం జరిగిందని తెలియజేసారు.

# పోలింగ్ బూత్‌లను పరిశీలించిన డీఎస్పీ





**ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి:** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలోని పలు పోలింగ్ బూత్ లను ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్ర భాను పరిశీలించారు. పోలింగ్ బూత్ లలో విద్యుత్ సరఫరా, మరుగుదొడ్ల వసతి ఉన్నాయా అని పరిశీలించారు. ఓటింగ్ లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఇల్లందు సమీపంలోని లలితా పురం చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు వ్యవసాయ భూమి, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం

**బూర్గంపాడు, మార్చి 28, ప్రజా జ్యోతి**

గోదావరి వరద ముంపు బాధితులకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో వ్యవసాయ భూమితో పాటు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వటం జరిగింది. అనంతరం మాట్లాడుతసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు గోదావరి ఉప్పొంగి వేలాది కుటుంబాలు నిరాశ్రయులుగా మిగిలి పోయారు. వారు ఎమ్మెల్యేలు మంత్రులు, ముఖ్యమంత్రులు అనేక హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా నిలబెట్టలేని పరిస్థితికి నెట్టబడ్డారు. అదే క్రమంలో వందలాది రోజులు కూడు గూడు నీడ లేకుండా రోడ్లమీదనే నిరసనలు తెలియజేస్తూ చివరికి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగితే కలెక్టర్ సర్వే కి రాసి ఇప్పిస్తామని చెప్పడం తోటి వారు ఆరోజు విరమించారు, ఈరోజు వారికి ఒక్క అధికారి కూడా సర్వేకి రాలేదు, పట్టించుకున్న నాధుడే లేడు కావున ఇప్పటికైనా బూర్గంపాడు మండలం ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని గోదావరి వరద ముంపు బాధితులకు సాగు చేసుకోవడానికి వ్యవసాయ భూమిగా ఇల్లు కట్టుకోవడానికి



ఇంటి స్థలం ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా కోరు తున్నాం. ప్రభుత్వ భూమి వేలాది ఎకరాలు అనేకమంది భూస్వాములు వ్యాపా రస్తుల చేతిలో ఉందని వాటిని ప్రజలకు పంచి పెట్టాలని ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేయించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా కోరు తున్నాం. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ముత్యాల సత్యనారాయణ, తారచంద్, రాంబాబు, ఆనంత రాములు, ముత్తయ్య, మనోజ్, రవి, వెంకటేశు, హతిరాం, సరోజ, పాల్గొన్నారు.

# కనీస వేతనాలు అమలు కోసం సంతకాల సేకరణ : సీఐటీయూ







**మణుగూరు రూరల్, మార్చి 28, ప్రజాజ్యోతి :** సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ హాస్పిటల్స్. సినిమా థియేటర్లు. ప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తున్న. సిబ్బంది జీతాలు పెరుగుదల కోసం జీవోలు సవర్ణ కోసం. సిఐటియు మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ. కనీస వేతనాలు సవరణ కోసం ఫిల్మినరీ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్ లో అతి తక్కువ వేతనాలను ప్రతిపాదించారు. వీడియో రేట్లు కూడా చాలా తక్కువగా ఉన్నాయి. మీరు ప్రతిపాదించిన వేతనాలు గానీ. క్యాటగిర్లు గాని. వీడియో రేట్లు గాని. ఏవి శాస్త్రీయంగా కానీ ప్రభుత్వ నిబంధనలకు. సూచనలకు అనుగుణంగా కానీ లేవు. ప్రైవేట్ సెక్టార్ లో పనిచేసే కార్మికులు కొత్తగా ప్రభుత్వం పెంచి ప్రతిపాదించినది లేదు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని. పలు రంగాల్లో పనిచేసే కార్మికులు. ఆయా రంగాల జీవోలు రద్దుచేసి ప్రవేట్ సెక్టార్ లో పనిచేసే కార్మికులకు న్యాయం చేయాలని వారన్నారు. ఈ సంతకాలు సేకరణలో భాగంగా. సినిమా థియేటర్లో పనిచేసే సావిత్రి. సాయి. శంకర్. ప్రవేట్ హాస్పిటల్ లో పనిచేసే. సిబ్బంది సుజాత రమేష్ కుమార్కృష్ణ. బి స్వప్న. జ్యోతి. సుగుణ దివ్య. ప్రైవేట్ స్కూల్లో పని చేసేవారు లక్ష్మీ, సమ్మక్క మరి కొంత మంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**పినపాక, మార్చి 28, ప్రజాజ్యోతి**

పేద విద్యార్థులకు బట్టలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తోగ్గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నరేష్ అన్నారు. గురువారం పినపాక మండలంలోని తోగ్గుడెం గ్రామంలోని జిఎస్ఎస్ డే కేర్ సెంటర్ లోని గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 80 మంది పేద విద్యార్థులకు బట్టలు పంపిణి చేశారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని కోరారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో




నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ కేర్ సెంటర్ ఇంఛార్జి బడే.సాగర్ సంస్థ ప్రతినిధులు మురళీ కృష్ణరెడ్డి, సతీష్, డే కేర్ సెంటర్ టీచర్ మైపా. రమాదేవి, ఆయా కాంతమ్మ, గ్రామస్తులు పలువురు పాల్గున్నారు.

# టెట్ ఫీజును వెంటనే తగ్గించాలి

**- 200 నుండి వెయ్యికి పెంచడం అన్యాయం**

**- నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్**

**కరకగూడెం, మార్చి 28, ప్రజాజ్యోతి**



టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ఫీజును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ టేట్ ఫీజు. 2 వందల నుండి రూ. వెయ్యికి పెంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 27 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుందని, అయితే ఈసారి అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడంతో నిరుద్యోగుల పైన ఫీజుభారం మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నోటిఫికేషన్ లో ఒక పేపరకు దరఖాస్తు చేసుకంటే రూ. వెయ్యి, రెండు పేపర్లకు రూ. 2వేలు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఒకేసారి ఫీజు పెంచడం కారణంగా అభ్యర్థులు అనేక రకాలుగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందికి గురవుతారని, ప్రభుత్వం నిరుద్యోగుల పైన అప్లికేషన్ల పేరుతో వసూలు చేసేటటువంటి వైఖరి సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని ఎన్నికల ప్రచారం లో హామీ ఇచ్చి, నేడు అప్లికేషన్ల ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం నిరు ద్యోగ యువతకు అన్యాయం చేయడమే అని అన్నారు. వెంటనే టెట్ అప్లికేషన్ ఫీజు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## గుమస్తాల సంఘం అధ్యక్షుడిగా రాగుల శ్రీనివాస్



**ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి:**



ఇల్లందు న్యాయవాదుల గుమస్తాల సంఘం అధ్యక్షుడిగా రాగుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికల్లో పూర్తి స్థాయి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బి. గిరిధర్ తెలిపారు. ఉపా ధ్యక్షుడిగా శివ ప్రసాద్ పాసి, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ తివారి, సహాయ కార్యదర్శిగా ఆర్. కోటేశ్వరరావు, ట్రెజరర్ కార్యదర్శిగా జాబీద్, గేమ్స్ కార్య దర్శిగా బి. శరత్, గౌరవ సలహాదారులుగా ఎల్లయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం వారిని నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం అభినందనలు తెలిపారు. న్యాయవాద గుమ స్తాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## 108 వాహనంలో మహిళ ప్రసవం

**-తల్లి, బిడ్డ క్షేమం**

**టేకులపల్లి, మార్చి 28, ప్రజాజ్యోతి:**



పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు గురువారం 108 వాహ నంలో ప్రసవం అయింది. మండలం లోని బద్దుతండాకు చెందినడి. అలివేలు పురిటి నొప్పులతో బాధ పడుతుండగా 108కు సమాచారం అందించారు. లక్ష్మీ దేవి పల్లికి చెందిన 108 వాహనం బద్దూ తండాకు చేరుకొని చేరుకొని గర్భిణీ స్త్రీని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించే క్రమంలో మార్గ్గమధ్యంలో నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటి, జి.రాధా, ఆశా వర్కర్ మంగ సహాయంతో సుఖ ప్రసావం జరిపించగా మగ బిడ్డకు జన్మనిచ్చారు. అనంత రం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండడంతో ఈఎంటి జీ. రాధా, ఆశ వర్కర్ మంగ, పైలట్ సంపత్ లకు అలివేలు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్ బేర లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక సహస్రగళార్చన





**పాల్వంచ, మార్చి 28, ప్రజాజ్యోతి:** జనహిత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బేర లక్ష్మి (కోలాటం లక్ష్మి) ఆధ్వర్యంలో సామూహిక సహస్రగళార్చన పారాయణం నిర్వహించారు. పాల్వంచ మండలం పరిధిలోని పెద్దమ్మతల్లి దేవాలయం ప్రాంగణంలోని శ్రీ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో గురువారం 340 మంది మహిళలు 3 గంటల పాటు సహస్ర పారాయణం చేసి ఇంటర్నేషనల్ వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ సౌత్ ఇండియా కో ఆర్డినేటర్ జ్యోతి రంగ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, వెలుగు వేపు ప్రయాణం నిర్వాహకురాలు కొండూరు పద్మావతి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం, ఖమ్మం, సారపాక, దమ్మపేట, అశ్వరరావుపేట, విస్సన్నపేట ప్రాంతాల నుండి వందలాది మంది మహిళలు హాజరైయ్యారు.

**- బేర లక్ష్మిని సన్మానించిన కొత్వాల**

ఇంటర్నేషనల్ వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించినా జనహిత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బేర లక్ష్మి (కోలాటం లక్ష్మి) తోపాటు సభ్యులను డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు. లక్ష్మిని శాలువాతో సన్మానించారు. కోలాటం లక్ష్మిగా పేరొందిన ఆమెను కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు, టీం లీడర్స్ బచ్చు హారిష, కొణిజర్ల కవిత, కొప్పరపు నాగేశ్వరి, కొత్తగుండ్ల తేజ, గడ్డల కల్యాణి, రంగా సుష్మా, కొప్పరపు సునీత, వారణాసి ధనలక్ష్మి, కొప్పరపు శ్వేత, చందా శ్రీదేవి, గర్రే వీరపారిజతం, చుండూరు శ్రీలక్ష్మి, పసుమర్తి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



**భద్రాచలం/దుమ్ముగూడెం, మార్చి 28, ప్రజాజ్యోతి**

దుమ్ముగూడెం మండలం కే వీరభద్రపురం గ్రామంలో మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేయడానికి గురువారం ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు విచ్చేసి బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తితో ముందుకు రావాలని, యువత తప్పుదారి పట్టుకుండా క్రీడల మీద ఆసక్తితో మెలిగి ఇలాంటి టోర్నమెంట్లో పోటీపడి విజయం సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. అనంతరం టోర్నమెంట్లో విజేత లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మొదటి విన్నర్స్ బహుమతి డి కొత్తూరు టీం , 2వ రన్నర్స్ బహుమతి కే మరేడుబాక టీం , 3వ బహుమతి అంజిపాక టీం , 4వ బహుమతి సుబ్బారావు పేట టీం గెలుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి నవాబ్, దుమ్ముగూడెం మండలం మాజీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# సూపర్ మార్కెట్ పై తూనికల అధికారి జరిమానా



**మణుగూరు క్రైమ్, మార్చి 28, ప్రజాజ్యోతి**

మణుగూరు పట్టణంలో సూపర్ మార్కెట్స్, కిరాణా షాపులలో సరుకులు తీసుకునేందుకు వెళ్తున్న ప్రజలకు దుకాణాల యజమానులు తూనికల విషయం లో తేడాలు చూపిస్తున్నారని వచ్చినా వార్తల పై స్పందించిన జిల్లా తూనికల, కొలతల అధికారి మనోహర్ గురువారం ఓ సూపర్ మార్కెట్ ను తనిఖీ చేసి జరి మానా విధించి వెళ్లిపోయారు. దీంతో ఒకే షాపు పై దాడులు ఎందుకు చేశా రని, మోసాలు చేసే వ్యాపారుల షాపులను ఎందుకు సోదాలు చేయలేదని ప్రజ ల నుండి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుం టున్న అధికారులు ప్రజలు అన్యాయంగా మోసపోతుంటే తూతూ మంత్రంగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రతి ఏటా లక్షల రూపాయల మోసాలు జరుగుతున్న ఎవరూ పట్టించు కోవడం లేదని అధికారులు వచ్చినప్పుడైనా ఆరోపణలు ఉన్న వ్యాపారస్తుల దుకాణా లపై తనిఖీలు నిర్వహిస్తే ఎన్నో విషయాలు బహిర్గతం అయ్యాయని ప్రజల్లో చర్చ జరుగుతుంది.

# లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర సరిహద్దు సమావేశం






**బూర్గంపహాడ్, మార్చి 28, ప్రజాజ్యోతి:** ఆర్డినేషన్ మీటింగ్ సారపాక ఐటీసి పేపర్ బోర్డ్ ప్రాంగణంలోని మయూరి సమావేశ మందిరంలో కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి ఉమ్మడి ఖమ్మం జిల్లా అబ్కారీ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్ మరియు ఛత్తీస్గర్ రాష్ట్ర ఎక్సైజ్ అధికారుల సహకారంతో తెలంగాణలోకి మద్యం, నాటు సారాయి, గంజాయి లాంటి మత్తు పదార్ధాలు దిగుమతి కాకుండా చర్యలు తీసుకోవడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు అదేవిధంగా తాత్కాలిక బోర్డర్ చెక్ పోస్ట్ ల ఏర్పాటు మరియు ఇప్పటికే ఉన్న చెక్ పోస్టుల ను బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పొరుగు రాష్ట్రాల అధికారులతో కలిసి సరిహద్దు ప్రాంతాలలో ఉమ్మడి దాడులు నిర్వహించి ఎక్సైజ్ నేరాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గణేష్, ఏలూరు జిల్లా అడిషనల్ ఎస్పీ సూర్య చందర్ రావు, ఏలూరు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణ, సుక్మా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గజేందర్, బీజాపూర్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాథోడ్, అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాహుల్, కొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కరం చంద్, భద్రాచలం ఎస్ హెచ్ ఓ రహిమున్నిసా బేగం, కొత్తగూడెం డిటిఎఫ్ సీఐ మూర్తి, జంగారెడ్డిగూడెం ఎస్వీబీ సీఐ పట్టాభి, చింతలపూడి ఎస్ వి బి సీఐ మరియు ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పొదెం వీరయ్యను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**భద్రాచలం టౌన్, మార్చి 28, ప్రజాజ్యోతి**

కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసన సభ్యులు పొదెం వీరయ్య ను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు న్యాయవాది భజన సతీష్, కరకగూడెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల నాయకులు కొరగట్ల విశ్వనాథంపాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవి నాయక్







**ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి:** ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భూక్య రవికుమార్ నాయక్ గెలుపొందారు. గురువారం రాష్ట్ర బార్ అసోసియేషన్ ఆదేశాల మేరకు కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో పెద్దూరి వెంకట నరసయ్య పై భూక్య రవి నాయక్ 6 ఓట్లతో గెలుపొందారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ పడగా భూక్య రవి నాయక్ కు 25 ఓట్లు, పెద్దూరి వెంకట నరసయ్య కు 19 ఓట్లు, పసుపులేటి యాకయ్యకు 3 ఓట్లు రావడం తో భూక్య రవికుమార్ నాయక్ గెలిచినట్లు ఎన్నికల అధికారి మామిడి సత్య ప్రకాష్ తెలిపారు. అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్ మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యులను కలుపకొని వెళ్లి బార్, బెంచ్ కి అనుసంధానకర్తగా పని చేస్తూ, న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుండి న్యాయవాదులకు వచ్చే సంక్షేమ ఫలాలు అందేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాగా ప్రధాన కార్యదర్శిగా కాంపెల్లి ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా కీర్తి కార్తిక్, కోశాధికారిగా సిహెచ్ నవీన్ కుమార్ లు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. అనంతరం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవగా, బార్ అసోసియేషన్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగండ్ల మల్లికార్జునరావు, చెన్నకేశవరావు, నర్సింగ్ శ్రీనివాస్, దంతాల ఆనంద్, పప్పుల కరుణాకర్, సుంకరబోయిన సత్యనారాయణ, పాలమూరు బాలకృష్ణ, టి. ప్రభాకర్, సుడిగాలి వెంకట నరసయ్య, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ప్రియాంక







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, 28, ప్రజాజ్యోతి:**

యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. గురువారం ఐడ ఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసం ఫరాల సంస్థ మరియు శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జ్లు, వ్యవసాయ, సహకార, డీఆర్డీఏ, తూని కలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికా రులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వ హించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,11, 369 మెట్రిక్ టన్నుల దాన్యం వస్తుందనే అంచ నాతో 128 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దతు ధర ప్రకటించి నట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2203, బి గ్రేడ్ రకం 2183 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయిం చినట్లు చెప్పారు. ఏప్రిల్ 1వ తేదీ న 61కొనుగోలు కేంద్రరాలు, ఏప్రిల్ 5 న 36 కొనుగోలు కేంద్రరాలు మరియు ఏప్రిల్ 10 న 31 ధాన్యం కొనుగోలు కేంద్రరాలను ప్రారంభించాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమా వళిని పాటించాలని, ఉల్లంఘన జరిగితే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రజాప్రతినిధులకు చెందిన ఫ్లెక్సీలు, ఫొటోలు లాంటివి లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సంవ త్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ,హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షెడ్ నెట్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకో వాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికా రులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాటుపై చెక్ లిస్టు జారీ చేస్తామని, ఆ ప్రకారం ఏర్పాట్లు చేసి ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు. మన జిల్లాకు సమీప రాష్ట్రాల నుండి దాన్యం వచ్చే అవకాశం ఉన్నందున నియంత్రణకు సరిహద్దులో 8 చెక్ పోస్టులను ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని ఏ రోజు కారోజు ఆన్లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని దిగుమతిలో జాప్యం జరుగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు ప్రక్రియపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. దాన్యం విక్రయాలు నిర్వహణపైరైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసా య అధికారులను ఆదేశించారు. వ్యవసా య అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందని, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించు విధంగా రైతులను సన్నద్ధం చేయాలని చెప్పారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సెంటర్ ఇన్చార్జిపైనా, మిల్లర్లుపైనా చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ప్రతి రైతు విక్రయాలు నిర్వహణకు వచ్చునపుడు ఆధార్, బ్యాంకు, పట్టా దారు పాసుపుస్తకం జిరాక్సు వెంట తెచ్చుకోవాలని చెప్పారు. రైతు యొక్క ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు వచ్చే ఓటీపీ ఆధారంగా రైతు యొక్క రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ఈ యాసంగి నుంచి కొత్తగా ఐరీస్ ద్వారా ధాన్యం సేకరణ పద్ధతిని అమలు పరుస్తున్నట్లు కలెక్టర్ తెలి పారు. గన్నీ సంచులు కూడా సిద్ధంగా ఉంచాలని, ఆన్లైన్ చేసిన రైతులకు మాత్రమే గన్ని సంచులు ఇవ్వాలని చెప్పారు. గన్నీ సంచులు తీసుకున్న రైతు ల వివరాలను రిజిష్టరులో నమోదులు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలియన్లు, మాయిశ్చర్స్ సిద్ధంగా ఉంచాలని చెప్పారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. సీఎంఆర్ 2023 -24 ఖరీఫ్ సంబంధించి డెలివరీలను సకాలంలో చేయు విధంగా రైస్ మిల్స్ ను తనిఖీ చేసి వారంలోగా నివేదికలు అందించవలసిందిగా పౌరసరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ధాన్యం మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , డిఆర్డిఓ విద్యచందన , పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డిసిఓ కుర్షిథ్ , వ్యవసాయ అధికారి బాబురావు , జిసిసి మేనేజర్ విజయ కుమార్ , తూనికలు కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి అలీం. రెస్ మిలర్ అసోసియేషన్ నుండి ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నాడు.

# యూనిఫామ్ ఇప్పించాలని వినతి పత్రం అందజేత



**మణుగూరు రూరల్, మార్చి 28, ప్రజాజ్యోతి:**

20 సంవత్సరాలుగా సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న మాకు కాంట్రాక్టర్ ద్వారా ఖాకీ యూనిఫామ్ విప్పించాలని న్యాయవాది, సామజిక కార్యకర్త కర్నె రవికి వినతి పత్రం అందజేశారు. గురువారం ఉదయం మణుగూరు మండలం లోని రవి న్యాయవాది కార్యాలయం లో సింగరేణి ఏరియా నందు ఎస్ &పీసీ డిపార్ట్మెంట్ లో గత 20 సంవత్సరాలుగా సెక్యూరిటీ కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నామని, యూనిఫామ్ కోసం అధికారులకు,నాయకులకు పలు మార్లు చెప్పిన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సెక్యూరిటీ టెండర్, మ్యాన్ పవర్ ఏజెన్సీ టెండర్ దక్కిన కాంట్రాక్టర్ ద్వారా ఉచిత ఖాకీ యూనిఫాం ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ సింగరేణి సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ కొత్త టెండర్ల కాంట్రాక్టర్ తో సింగరేణి అధికారులు తో మాట్లాడి ఖాకి యూనిఫామ్ ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ టెండర్ లో కొంతమంది సింగరేణి గార్డ్స్ ఆ కాంట్రాక్టర్ కి మాయ మాటలు చెబుతూ మా పర్మినెంట్ గార్డ్స్ తో బాటు వారికి యూనిఫామ్ ఏ విధంగా ఇస్తారు అని ఆ కాంట్రాక్టర్ కి మాయ మాటలు నేర్పుతున్నారు అని కర్నే రవి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాము,వి.శ్రీనివాస్,పి.సుదీర్,వీరబాబు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ సంపత్,సతీష్,మధు,సుజిత్,రవి, కటేశ్వర రావు పాల్గొన్నారు.

# 50 అడుగులు వద్దు 45 అడుగులు ముద్దంటూ వ్యాపారస్తుల ప్రదర్శన



**ములకలపల్లి, మార్చి 28, ప్రజాజ్యోతి:**

మండల కేంద్రం లో మంజూరు అయిన సెంట్రల్ లైటింగ్ పనులకు సంబందించి రోడ్డు విస్తీరణ యాభై అడుగులు వద్దు 45 అడుగులు ముద్దం టూ గురువారం మండల కేంద్రంలో స్థానిక వ్యాపారస్తులు ప్రదర్శన నిర్వహిం చారు. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదిక గా వస్తున్న ప్రకటనల ను ఖండించారు. ములకలపల్లి రాజకీయ వ్యాపార సంఘ నాయకులు మాట్లా డుతూ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో రోడ్డు, భవనాల శాఖా అధికరులతో స్థానిక కాంగ్రెస్, టిడిపి,బిజెపి నాయకులు చర్చించి స్థానిక వ్యాపారస్తులకు మండల కేంద్రానికి వచ్చే ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా 45 అడుగుల రోడ్డు వెడల్పు నకు కృషి చేసరన్నారు. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా లో వస్తున్న ప్రకటనలకు స్థానిక వ్యాపార రాజకీయ నాయకులకు సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు తాండ్ర ప్రభాకర్ రావు, నాయకులు గాదె తిరుపతి రెడ్డి, శనగపాటి రవి, దుగ్గి సంపత్ కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు తెల్ల చెన్నయ్య, బిజెపి మండల అధ్యక్షుడు అనుమోలు శ్రీనివాస్, ములకలపల్లి మండల కేంద్ర వ్యాపార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలను సందర్శించిన మణుగూరు డీఎస్పీ



**అశ్వాపురం, మార్చి 28, ప్రజాజ్యోతి:**

ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన మనుబోతుల గూడెం గ్రామ పంచాయతీలోని గుత్తి కోయ గ్రామాలను, వేములూరు, గొందిగూడెం గ్రామాలను గురువారం మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి సందర్శించి అక్కడ పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి సమస్యలు లేకుండా, ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. పోలింగ్ బూత్ ల దగ్గర ఏలాంటి సమస్యలు ఉన్న ముందస్తు కలెక్టర్ దృష్టిలో ఉంచి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామము, జిల్లా అభివృద్ధి చెందుతుందని కావున ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఒకరితో ఒకరు కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, ఎస్సై తిరుపతిరావు, టి ఎస్ పి పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శిశుమందిర్ వార్షికోత్సవం

**ములకలపల్లి, మార్చి 28, ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలో ని శిశుమందిర్ పాఠశాల 22 వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాపీఠం ఖమ్మం విభాగ్ శైక్షణిక్ ప్రముక్ సి హెచ్ కృష్ణ మూర్తి, వెల్లంకి మురళి మోహన్, డాక్టర్ రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, ఎంపిటిసి మెహ్రోమణి, ఎస్ రవి, తాండ్ర ప్రభాకర్, గాదె తిరుపతి రెడ్డి, ఆర్ కేదేశ్వరరావు, పి నర్సింహారావు, ప్రదనాచార్యులు జగన్, ఆచార్య బృందం, పోషకుల బృందం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



